నువ్వేం చేశావో నీకు తెలుసా?

'నువ్వేం చేశావో నీకు తెలుసా?

'నా పరిస్థితుల్లో వున్న వాళ్లంతా చేశేదే. ఇందులో వింతేముంది?'.

"ఎంత చక్కని వివాహాలు! ఎన్ని భావాలణగివున్నాయి వీటిలో" అన్నాడు రామారావు గోడమీద రాతలు చూపిస్తూ.

శారద వింతగా చూస్తూంది. అతనికి గోచరించిన వెయ్యి అర్థాలలో ఒక్కటీ ఆమెకు బోధపడలేదని ఆమె ముఖమే తెలుపుతూంది. ఆమె ఏ మాత్రం సంతోషం పొందటం లేదు. హోటల్లో మంచం ప్రక్క గోడమీద రెండు దస్తూరీలతో యిల్లాంటిరాతలు- వాటిని రామారావు గొప్పగా తనకు చూపించడం తెలుసుకొని ఆమె సంకోచం పొందుతూంది కూడా.

ఇంతలో 'టీ! సార్!' అంటూ పత్రాదు ప్రవేశించేడు గదిలోకి. 'ట్రే' జల్లమీద పెట్టి తలుపులు దగ్గరచేర్చి వెళ్ళిపోయాడు. రామారావు 'టీ' కప్పులలో పోశేడు. శారదయెదుట ఒక టుంచి ఒక బిస్కెట్టు తీసుకొని, కాలి ప్రక్కన పెట్టేడు. 'అయ్యో! పాపం' అని నొచ్చుకుంది శారద. ఆ టేనీటి నుంచి లేచే ఆవిరిపైపే చూస్తున్నాడు రామారావు. అతని మనస్సు భావతరంగాలలో ఊరులాడుతోంది. జీవితంలో ఏమేమ సంఘటనలు ఎలాగ ఉచ్చదశకు దారితీసేయో తలచుకుంటున్నాడు.

* * *

నాలుగేళ్ల క్రితం రామారావూ శారదా బి. ఏ. సీనియర్‌లో చదువుతుండేవారు. ఒకే గ్రూపు. ఏ మహూర్తాన ఒకరి నొకరు కలుసుకున్నారోగాని జన్మాంతర బాంధవ్యంలాగ స్నేహం ఏర్పాటయింది. ఒక్కొక్కదినం శారద క్లాసుకు ఆలస్యంగా వస్తే రామారావుకు పాటమే వినిపించేది కాదు. శరీరం జెంచీమీద కళ్లు నుమ్మంలోను మనస్సు గాలిలోను వుండేది. సాయంత్రం కాలేజీ విడిచిపెట్టేక శారదను కలుసుకోంటే యింటికి వెళ్ళేవాడు కాడు. కేవ, ఆదివారా లతనికి రెండు యుగాలనిపించేవి. సోమవారం ఉదయం అతనికి ఉగాది.

ఇక శారదా యేమాత్రం తీసిపోలేదు. క్లాసులో ఎవరితోనూ మాట్లాడని శారద రామారావుతో చనువుగా మాట్లాడుతుంది. అతని నోట్సులు తరచు తీసుకెళుతుంది. తననోట్సు లతనికిస్తుంది. పీరియడ్సులో కాళిదాసాయణం మాట్లాడుతుంటే దతనితో, ఆతను చెప్పిన సుపందేలు గెలిచినప్పుడు అభినందిస్తుంది. తోటి విద్యార్థిని లతన్ని గురించి ఏమి చెడ్డగా మాట్లాడినా, ఆమె తన్నే సమర్థిస్తుంటేది. ఇవన్నీ రామారావుకూ తెలుసు. 'నిమ్నోన్నతి ప్రజంటేటివ్' ను ఎన్నాళ్లో వాలి. శారదవోటు రామారావుకే. 'డిబేట్లు' జరిగేవి. శారదవాదం రామారావు పక్షాన్నే. ఆంధ్రాభ్యుదయ వారం వచ్చింది. ఆహ్వాన సంఘానికి రామారావు ప్రెసిడెంటు. శారద సెక్రటరి.

ఒకవాడు ఆ క్లాసులో విద్యార్థులు ప్రొఫెసర్లకు టీపార్టీ ఏర్పాటుచేశేరు. ఆలూలు వాడి పత్తలైపోయేయి, వాటిని

"జయంతి"

ఆరోజుతో కాలేజీ క్లాసులు ఆఖరు ఆ సంవత్సరానికి. ఇక పరీక్షలే మిగిలేయి వాళ్ళజీవితాలలో ఆయేదూ ప్రతీయేదూను. ఫలహారానంతరం కొందరు విద్యార్థులు ఉపన్యసించేరు. ఒకరిమండి ఒకరు పొందబోతున్న ఎడబాటుకు సంతాపం వెలిబుచ్చుకున్నారు. రామారావూ మాట్లాడేడు భావపూరితమైన కంఠస్వరంతో. అతను మాట్లాడిన ప్రతీ అక్షరం శారదని సంబోధించినట్లేవుంది. ఆమె అదంతా అర్థంచేసుకుంటూంది. మనిషికీ మనిషికీ అపేక్షలు ఎందుకు పెరుగుతాయో ఆమెకు తెలియదు. ఆలోచించి తెలుసుకుందుకు సమయంకూడా లేదామెకు. ఆమెకు తెలిసిందల్లా రామారావుదీ తనదీ - రెండూ సున్నితమైన హృదయాలనీ- ఏకజాతి వస్తువుల పరస్పర ఆకర్షణ అసహజం కాదనీను!!

మీటింగు ముగిసింది. ప్రొఫెసర్లు తరలిపోతున్నారు తమ సంసార మహారాజ్యాలకి విద్యార్థులు స్వేచ్ఛావిహారానికి బయలుదేరుతున్నారు. సాయంత్రమయింది. చీకటిపడుతోంది. వాచ్ మేన్ గేట్లు మూస్తున్నాడు. రామారావూ శారదా వచ్చి గరల్స్ హాస్టలు నుమ్మంవద్దకు చేరేరు. నిర్జీవ ప్రతిమలలాగ నిలబడ్డారు. ప్రక్కన ఆశోకవృక్షంమీద చెమటుకాకి కూస్తోంది. దారినిపోతూన్న ఒక కుర్రాడు వెనుతిరిగి చూస్తూ పోతున్నాడు. హాస్టల్ మేట్రను బయటకువచ్చి "ఆయ్ యెవరు?" అంది.

"మా అన్నయ్య"- అంది శారద తడుముకోకుండా. మేట్రను వెళ్లిపోయింది. రామారావు అందుకున్నాడు.

"శారదా! ఈ రోజు మన జీవితాలలో ఎంత ఉత్కృష్టమైంది."

"నిజంగానే, ఇలాంటి దినాలు తిరిగిరావు"

"అయితే మరచిపోవుగదా! ఈ బాట సారిని..." శారద మాట్లాడలేదు. లోనుండి మేట్రను దగ్గింది. శారద తడబడుతూ "తలస్నానమైంది- వస్తాను నమస్తే" అంటూ వెనుతిరిగింది.

రామారావు "శారదా" అంటూ చెయి చాచేడు.

శారద మళ్ళీ తిరిగి "ఏం. ఏమన్నా కావాలా!" అంది.

"ఏమీలేదు. నీ జడలో పూలనుత్తి నన్ను పలకరించినట్లయింది" అన్నాడు.

"ఇదిగో తీసికోండి" అని ఆ మల్లెపూదండని అతనికందించి శారద వెళ్ళిపోయింది. రామారావు అరచేతిలోకి స్వర్గం వచ్చినట్లయింది. అతనిలో ఏవో సమాధానాలు బయపడ్డాయి. ఆరాత్రి ఆ పూలగుత్తి ఐకచేల, పుస్తక మొకచేతా చదువు ప్రారంభించేడు. ఆఘుమఘుమల మత్తులో ఎప్పుడు నిద్రపట్టిందో అతనికే తెలియదు. మర్నాడు చూసుకునే సరికి ఆపూలు వాడి పత్తలైపోయేయి, వాటిని చూసి దిగులుపడ్డాడు. అయినా ఆ యెండిన తీపుల్నే జాగ్రత్తచేసుకున్నాడు.

పరీక్షలైపోయేయి. శారద పట్నం వెళ్లిపోయింది తండ్రిదగ్గిరికి. రామారావు పేరేశేను తనపగ్రామానికి. ఎంతమరచిపోదామనుకున్నా శారద అతని మనస్సులో తాండవిస్తూంది. శారదకీ, తనకూ అనుకూలాలు, స్థితిగతులు పోల్చుకోడం మొదలుపెట్టేడు. అతనిలో వ్యక్తావ్యక్తాల ద్వంద్వయుద్ధం ఆరంభమైంది. ఒకరోజు ధైర్యంతెచ్చుకుని ఉత్తరం రాసేడు.

"ప్రియసోదరీ:-..." అని మొదలు పెట్టి, జవాబు వెంటనే వచ్చింది. రెండో వుత్తరం రాసేడు రామారావు.

"ప్రియసోదరి శారదా!..." అని సంబోధిస్తూ. దానికీ జవాబువచ్చింది సకాలంలో - మళ్లీ వెంటనే రాసేడు.

"ప్రియసోదరీ, శారదాదేవీ!" అంటూ- జవాబువచ్చింది. కాని, ఆమె అతనిలాగ సంబోధనలు మార్చడంలేదు - తిరిగి రాసేడు రామారావు.

"ప్రియ శారదా" అని. ఆమె మామూలుగానే జవాబు రాసింది. ఆఖరికి రామారావు సుండె దిట్టం చేసుకున్నాడు. 'తెరవెక భాగోతాలతో ప్రయోజనం లేదు'ని నిశ్చయించుకున్నాడు.

"ప్రియా!" అని సంబోధిస్తూ తిరిగి రాసేడు. కాని, అనుమానపడ్డట్టుగానే జవాబు రాలేదీనాటి దాకా.

* * *

ఈనాడు రామారావు జీవితంలో అపూర్వమైన ఘట్టాలుజరిగేయి. అలాంటివి గతకాలంలో జరగలేదు. భావిలో జరగబోవు. తాను పట్నం రావడం, హోటల్లో గది తీసుకోడం, శారదగారి యింటికి వెళ్లడం మెరపుతీగ్గగ జరిగేయి, ఎన్నోయుగాల తర్వాత కలుసుకొన్నట్లు శారద సంతోషించింది. వాళ్ల అమ్మా, నాన్నా ఆదరణగా చూసేరు. రామారావు మధ్యాహ్నభోజనం వాళ్లింట్లోనే. శారద స్వయంగా వడ్డించింది. ఈ నాడు భూలోకంలోవున్న ఆనంద మంతా మూర్తీభవించి తనమీద పడినట్టుంది రామారావుకు. మధ్యాహ్నం మూడు కొట్టేసు. రామారావు మ్యాటినీ సినీమా సంగతి తేవడమేమిటి, శారద తయారుకావడ మేమిటి? సినీమాలో కూర్చున్నట్లే తెలియదు రామారావుకు. అతని మనస్సు ఆనందసాగరంలో ఓలలాడుతూంది. అయినా కొంచెం ప్రమాదానికి భయపడుతూంది. మనఃప్రవృత్తి రెండుమార్గాలుగా చీలింది.

"వెర్రివాడా! అవకాశం వ్యర్థం చేసుకోకు - దీపం వుండగానే..."

"నిన్దు. తొందరపడకూడదు. ఏమైనా అనుకుంటుందేమో." అనకోనీ - అట్లాయిటో తేల్చుకో. ధైర్యం లేనివారికి జయం కలగదు."

రామారావు శారదవైపు చూసేడు. ఆమె మంగురులు పంఖాగాలికి చెదరి పరిహాసం చేస్తున్నట్లున్నాయి.

సినీమా ముగిసింది 'మా యింటికి రమ్మ'న్న శారదను ఆపి "నా గదిలో పస్సు మరచి వచ్చేను. అది తీసుకుపడదాం" అన్నాడు. ఆమె సమ్మతించింది. హోటలు చేరుకున్నారు. తలుపు తెరచేడు. ఆ గోడమీద వింత వాక్యాలు ఆమెకు చూపేడు. శారదమాటం చూసీ చూడనట్లు భావముద్రనే ప్రదర్శించింది.

* * *

"టీ చల్లారిపోతూంది. త్రాగండి" అంది శారద. రామారావు తేరుకుని ఒక్కసుక్కతో కప్పు ఖాళీచేసేడు.

"సరే, యిక పోదామా" అంది శారద. లేచి పమిట సర్దుకుంటూ. రామారావు బయట చేడియాపాటవింటూ 'ఆపాట విని పోదాం' అన్నాడు.

'ఓస్ ఇదా! నే నెన్నిసార్లువిన్నానో' అంది శారద. రామారావులో ఉత్సాహం ఎక్కువైంది.

"శారదా! ఒక్కమాట చెప్పనా ఏమీ అనుకోవుగదా!"

శారద మౌనంగా చూస్తూంది,

"శారదా, నువ్వు జెన్నెల రేఖవు. అపూర్వసుందరివి." శారద నిర్ఘాంతపోతూంది.

రామారావుకు ఒళ్లు తెలియలేదు.

"శారదా అనుగ్రహించవా- కాదనకు నా కోరిక..." అంటూ ఆమె భుజాల

కొత్తగా యేర్పడిన బ్రిటిష్ మంత్రివర్గంలో కలసశాఖ స్టేట్‌మంత్రి జాన్ డగ్లాస్

పేకతో జాతకచక్రము

[గత వారం ప్రకటించిన 1, 2 అధ్యాయములలో 52 పేక ముక్కల కారకత్వములు చెప్పబడినవి. ద్వాదశభావాల్లో వున్నపుడు వాటి ఫలితాలు ఆయా భావానుగుణంగా మారుతవి. ఇప్పుడు పేకతో జాతకచక్రము, వార్షికచక్రము వేయువిధానము తెలుపబడుచున్నది.]

పాటమల్ల కృష్ణంరాజు

3

వృంచిరకం పూర్తిపేక ఒకటి తీసుకోండి. దానిని మూడు సార్లు మాత్రమే చక్కగ కలిపి కుడిచేతిలో జెట్టుపని ఎడమచేతికో కోయండి. కోయునపుడు సరిగా అంటే మొదటి భాగంలోకి వచ్చిన ముక్కలు రెండవ భాగంలో కలియకుండా వుండేటట్లు చూసి, కుడిచేతిలో ముక్కలు ఎడమచేతి ముక్కలమీద పుంచండి. ఈ సమయంలో మీ మనసు అన్య విషయాలమీద మీద లగ్నం గాకుండా, మీ భవిష్యత్తు తెలుసుకోవాలనే ఆసక్తితోనిండివుండాలి. అటువంటి ఆసక్తి లేకుండా "పేకతో జాతకచక్రం" వేయడానికి ప్రయత్నించవద్దు. కారణమేమంటే యిది మానసిక పరిణామములమీద ఎక్కువగా ఆధారపడివుంది. మీరు పేక కలుపునపుడు యీ పరిణామల సంబంధంతో ముక్కలు ఆయా స్థానాలలో మార్పుచెందుతాయి. అందుచేత యీ విషయాన్ని గమనించడం చాలా అవసరం.

అట్లా ఒకటిగా చేసినదాంతరను, చలనం లేకుండా పట్టుకుని యీక్రిందివిధంగా వరుసక్రమంతప్పకుండా పేర్చండి. అనగా ఎడమచేతి వైపున చిత్రంలో



చూపిన పద్ధంగా మొదటి ముక్కను ఉంచండి. దాని దిగువగా రెండవముక్క, మీద చేతులు వేస్తున్నాడు. ఆకుణకాలంలో ఏ అగ్నిపర్వతం బ్రద్దలైందో "ఫళ్" అన్న శబ్దం మాత్రం వినవచ్చింది. రామారావుచేతులతో తన దవడ తడుముకొంటున్నాడు. జారిపోయిన పమిటసర్దుకుని శారద తన అరచేతిని చూసుకుంటూంది.

"కప్పులేమనా జారిపోయాయా! సార్!" అంటూ హోటలు కుర్రాడు ప్రవేశించాడు కప్పులు తీసుకు వెళ్లిపోయేడు. శారద మాట్లాడకుండా వీధిలోకివచ్చేసింది. అతనూ అనుసరించేడు నిందితుడిలాగ. శారద జట్కాయెక్కి నమస్కారంచేసి వెళ్లిపోయింది. రామారావు కొయ్యబొమ్మలాగ నిలబడిపోయాడు.

* * *

తనపూరికి వచ్చేసినా తలనిమ్మి తిన్నలేదు రామారావుకు. కొద్ది రోజుల్లోనే తెగించి ఒక పుత్తరం రాసేడు మళ్ళీ -

"ప్రియమైన శారదా! నువ్వేం చేసేవో నీకు తెలుసునా?" అని. దానికి వెంటనే జవాబు వచ్చింది -

"ప్రియసోదరా!

నా పరిస్థితుల్లో వున్న వాళ్లంతా చేసేదే! అందులో వింతేముంది?

పొనీలే! ఆమాట లెందుకింక. నీక్షేమ సమాచారాలు తరచు రాస్తూవుండు. ఇక్కడ నేనూ నాభర్తా సుఖంగా కాలం గడుపుకున్నాము. వీలైతే ఇంకోసారి రాయలిసింది.

స్నేహోదరి,
శారద.

రామారావు నిశ్చాంతిపోయాడు.

"శారద కదివరకే పెళ్లయిందా?" అని తనలో ఎన్నో ప్రశ్నించేడు.

"ఆశ్చర్యమేముంది? ఆమెలో యేం లోటుంది.

చదువులేదా? గూఏంలేదా?" అని మరు ప్రశ్న వచ్చింది.

రామారావు నిస్పృహతో కళ్లు మూసుకున్నాడు. వింతకానివంత యేకాంతాన్ని ఆదరించింది.

కలు, బాబులు, అపవాదులు, స్వప్నములు, సుఖాస్థానాలు.

నాలుగవ భావం: తండ్రి, ఇల్లు, భూములు. పట్టణములు, సుఖధనము, తోటలు, కోళ్లు, అంతిమ ఫలితము, వాహనములు.

అయిదవ భావం: సంతానము, గర్భం, మొదటి సంతానము యొక్క ఆరోగ్యము, ఆనందము, లాటరీలు, పందెములు, నృత్యము, సంగీతము, లలితకళలు.

ఆరవభావం: అనారోగ్యము, బుణము, నౌకరులు, తక్కువ జాతివారు, చిన్న పనిపంపడ, (గొర్రెలు, మేకలు వగైరా) మేనమామలు మేనత్తలు, వ్యవసాయదారులు.

ఏడవభావం: భర్త, భార్య, వివాహం, దావాలు, రెండవ సంతానము, ప్రేమ కలాపములు, దొంగతనాలు, కంట్రాక్టులు, భాగస్వామ్యములు, జుల్మానాలు, సెక్యులేషన్, బహిరంగ శత్రువులు.

ఎనిమిదవభావం: భర్త లేక భార్య యొక్క ఆస్థి, మరణము, ఇచ్ఛాపూర్వకముగ లభించునవి (legacies), మరణశాసనములు.

తొమ్మిదవభావం: సుదూరప్రయాణములు, సముద్రయానములు, విదేశగమనము, మతము, భక్తి, పుణ్యము, గ్రంథములు, ముద్రణ, ఇన్సూరెన్సు, సైన్సు, ప్రార్థన, శకునములు, మూడవ సంతానము.

పదవ భావం: గౌరవము, మర్యాద వ్యాపారము, వృత్తి, తల్లి, ఉద్యోగములు, యజమాని, రాజులు, జమీందార్లు న్యాయాధిపతులు, మాజిస్ట్రేటులు, మామ,

పదునొకండవ భావం: కోరికలు. ఆశలు, సలహాలు, మిత్రులు, నాల్గవ సంతానము.

పన్నెండవభావము: దుఃఖము, నష్టం, విచారము, జైలు, పాడవబడుట. శత్రుత్వము, ఆత్మహత్య, పెద్దపశు సంపద (ఆవులు, ఎద్దులు, గేదెలు వగైరా).

లగ్నమునకు 1, 4, 7, 10 స్థానములు కేంద్రములు (Angles) 2, 5, 8, 11 స్థానములు పణఫరములు (Succeedents) 3, 6, 9, 12 స్థానములు ఆపోక్లిబములు (Cadents)

కేంద్రములలోనున్న ముక్కలు మొదట గమనించవలయును. అవి బలమైనవి. వీటిలో మొదటి, పదియవ స్థానములు అత్యంత ప్రాముఖ్యమైనవి.

8

ఇక వార్షికఫలితముల తెలుసుకొను విధానము. పైన చెప్పిన విధమున చక్రము తయారుచేయుడు. తరువాత మీ వయస్సెంతో చూడుడు. ఇందుకు మీ జనన తేది, మాసము, సంవత్సరము ముఖ్యము. ఊహాగానము పనికిరాదు. ఉదాహరణకు మీరు మార్చి 27 తేదీన జన్మించిరనుకొనుడు. మీ సంవత్సర ఫలితము మార్చి 27 వ తేదినుండి మరుచటి సంవత్సరము మార్చి 27 వ తేది వరకు వచ్చును. అంతేగాని జనవరినుండి జనవరి వరకు గాదు.

మాస ఫలితముల తెలుసుకొను క్రమము యిది. మార్చి 27 తేదినుండి ఏప్రిల్ 26 వరకు ఒక నెల, ఏప్రిల్ 27 నుండి మే 26 వరకు రెండో నెల. ఇదేవిధముగ మిగత నెలలు గూడ. మార్చి 27 న జన్మించిన వ్యక్తి జూన్ నెలలో తన సంవత్సర ఫలితమును తెలుసుకొన గోరినా డనుకొనుడు. అప్పుడు జూన్ నుండి లెక్కరాక, మార్చి 27 నుండియే లెక్క వచ్చును. అనగా అతనికి ఆ సంవత్సరములో జన్మతేదినుండి జరిగిపోయిన 3 నెలల ఫలితమును, రాబోవు 9 నెలల ఫలితమును తెలుసుకొనవచ్చును.

మీ వయస్సు 42 సంవత్సరములు నొనుడు. మొదటి చక్రము పేకగా మిగిలివున్న 39 ముక్కలను చేతిలోనికి తీసుకుని మూడుసార్లు కలుపుడు. ఇదివరకు కలిపిన ముక్కలను కుడిచేతితో బట్టుకొని, ఎడమ చేతితో జాగ్రత్తగ కోయుడు. కుడిచేతిలోని ముక్కలను ఎడమచేతిలోనిముక్కల మీద నుంచి, క్రింది టేబిల్ ప్రకారము 42 కు ఎదురుగా వున్న భావము నుండి మొదటిచక్రముపైన రెండవ చక్రము ప్రారంభించుడు. తిరిగి 12 వ ముక్క పేర్చిన తర్వాత 13 వ ముక్కగా మొదట వేసిన కీకార్డు ప్రక్క నుంచుడు

రెండవ చక్రము పేకగా మిగిలివున్న 26 ముక్కలను తిరిగికలపకుండా, రెండవ చక్రమును ప్రారంభించిన చోటినుండే మొదలుపెట్టి మరల 13 ముక్కలతో మూడవ చక్రమును పూర్తిచేయుడు.

ఇక్కడికి సంవత్సర ఫలితమును మాసవారీగా తెలుసుకొనుటకు అవసరమైన విధాన మేర్పరిచినన్న మాట. మొదటి చక్రము జాతకమునకు సంబంధించినది. రెండవ చక్రము మొత్తముగా (Gross) సంవత్సర ఫలితము తెలుపునది. మూడవ చక్రము మొదటి రెండు చక్రముల సమన్వయముతో మాసవారీగా ఫలితముల తెలుపునది. మధ్యలో గల మూడు కీకార్డులు యీ మూడు చక్రములమీద అత్యంత ప్రభావము కలిగియుండును.

మొదటి, రెండవ చక్రముల మధ్య పేక కలుపవచ్చునే గాని; రెండవ, మూడవ చక్రముల నడుమ నెంతమాత్రము కలుపరాదు.

భావము	వయసు (సంవత్సరములు)					
1	0	12	24	36	48	60
2	1	13	25	37	49	
3	2	14	26	38	50	
4	3	15	27	39	51	
5	4	16	28	40	52	
6	5	17	29	41	53	
7	6	18	30	42	54	
8	7	19	31	43	55	
9	8	20	32	44	56	
10	9	21	33	45	57	
11	10	22	34	46	58	
12	11	23	35	47	59	

జాతకనక్షత్రం నేయటం పూర్తి అయిన తర్వాత మీరు గమనించవలసిన ముఖ్య విషయం చక్రంలో ఏరంగు లెక్కువగా వున్నాయని. ఎక్కువగా వున్నరంగుల సామూదాయక కారకత్వం ఆ చక్రంమీద ప్రతిబింబిస్తుంది. అనగా ఆశీకు లెక్కువయితే కులసాపురుషునీ, సాంఘికగౌరవం కలవాడనీ; డైమాను లెక్కువయితే డబ్బులో మునిగి తేలేవాడనీ, చంచల స్వభావుడనీ, కుడి ఎడమలేకుండా విపరీత ఖర్చులుచేస్తాడనీ; ఇస్పేటు లెక్కువయితే దరిద్రవృత్తవంతుడనీ, ఆశా విరహితుడనీ; కళావతు లెక్కువయితే వ్యాపారదక్షత గలవాడనీ, శ్రమించి పరిచేసి మంచి పేరు కీర్తులు సంపాదించుకో గలడనీ చెప్పాలి.

కోర్టుకార్డులెప్పుడూ ప్రాధాన్యతవహిస్తాయన్న సూత్రాన్ని బట్టి ప్రథమ భావంలోవున్న ముక్కలు (అది కోర్టు కార్డు కాకపోతే) సంబంధించిన కోర్టు కార్డు చక్రంలో కనుపిస్తే ఆ ప్రథమభావ ఫలితాలు సంపూర్ణంగా రాణిస్తాయి. అంతేగాదు. ఏ రూపంలో ఆ కోర్టుకార్డు వుంటుందో ఆ భావఫలితాలు గూడా బాగానే వుంటాయి.

ఇలా పేకతో జాతకచక్రం వేసేప్పుడు గాని సంవత్సర ఫలితాలు లేదా ప్రశ్న కొరకు చక్రం వేసేప్పుడుగాని ఎవరికొరకై యీ ఫలితాలు చెప్పబడుతవో వారే పేకను కలిపివేయాలి. గాని ఫలితములు చెప్పువారు వేయరాదు. అంటే ఈ చక్రాలు ఎవరికివారేతయారుచేసుకోవాలి.

(సంపూర్ణము)



అలెన్ అండ్ హాంబరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో స్థాపించబడినది.)
క్లయివ్ బిల్డింగ్సు, కలకత్తా,
కమిషరియేట్ బిల్డింగ్సు,
హార్నబీ రోడ్డు, బొంబాయి.

ఏజంట్లు: కార్ అండ్ కంపెనీ,
2, తంబు చెట్టి వీధి, మదరాసు 1.